



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

శుక్రవారం 12 సెప్టెంబర్ 2025


# అకాల వర్షం.. అపార నష్టం



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

మెదక్ లో భారీ వర్షం.. 17 సెంటీమీటర్ల వర్షపాతం.. పలు కాలనీలో జలమయం.. ట్రాఫిక్ తీవ్ర అంతరాయం. మెదక్ టౌన్ = అకాల వర్షంతో అపార నష్టం జరిగింది. ఇటీవల కురిసిన వర్షం నష్టంతో ప్రజలు తీరుకోకముందే మళ్లీ 13 సెంటీమీటర్ల వర్షం నమోదయింది. పలు ప్రాంతాలు లు జలమయం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రధాన రహదా రి జలమయం కావడంతో ట్రాఫిక్కు తీవ్ర అంతరయం ఏర్పడింది. రెండు జెసి సాయంతో మున్సిపల్ అధికారులు రోడ్డు పై చేరీనా వరద నీరు తొలగించారు. తాసిల్దార్ లక్ష్మణ్. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి. మాజీ మున్సిపల్ చైర్మన్ బట్టి జగపతి వరద ప్రాంతాలను తిరుగుతూ ప్రజలకు ధైర్యం చెప్పారు. రాందాస్ చౌరస్తా వరదనీరు చేరడంతో వాహనాల రాకపోకలు తీవ్ర ఇబ్బంది జరిగింది. ఆటోనగర్ పలు దుకాణాలలో వరదనీరు చేరడంతో నష్టాలు జరిగాయి. వెంకట నగర్ కాలనీలో వరద నీరు చేరడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడ్డారు. పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థలను మూసి వేశారు.






మిగతా 2 లో..

# రోడ్లపై మైనింగ్ లారీల బీభత్సం

## ప్రజల ప్రాణాలు పోతున్నా అధికారుల మౌనం

## మైనింగ్ లారీలతో రోడ్ల దుస్థితి

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలోని గుంతపల్లి గ్రామ శివారులో గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వ అనుమతులతో మైనింగ్ వ్యాపారం కొనసాగుతోంది. అయితే, మైనింగ్ లారీల అధిక లోడుతో రాకపోకలు స్థానిక ప్రజలకు నరకయాతనగా మారాయి.

గ్రామాల మీదుగా లారీల రాకపోకలు

ప్రతి రోజూ పెద్ద పెద్ద లారీలతో గుట్టల నుండి మట్టి తరలింపు జరుగుతుండగా, గ్రామాల మీదుగా సంగారెడ్డి రోడ్డు వైపు వెళ్తున్న ఈ వాహనాలు రోడ్లను పూర్తిగా



మిగతా 2 లో..

# దుర్గమ్మ దర్శనం పున ప్రారంభం...

**పాపన్నపేట, మేజర్ న్యూస్:**

27 రోజుల తర్వాత వనదుర్గా మాత దర్శనం పునః ప్రారంభమైంది. చాలా రోజుల తర్వాత అమ్మవారిని భక్తులు తనివితీరా చూసి మనసారా మొక్కుకున్నారు. భారీ వర్షాలతో పాటు, వరదల మూలంగా వన దుర్గ ప్రాజెక్ట్ పొంగిపొర్లిన విషయం తెలిసిందే, దీంతో ఏడుపాయల అధికారులు అమ్మవారి ఆలయాన్ని ఆగస్టు 14న తాత్కాలికంగా మూసివేశారు, ఎట్టకేలకు వరద ఒకరోజు తగ్గుతూ, ఒక రోజు పెరుగుతూ ఉండడం మూలంగా ఆలయం 27 రోజులపాటు మూసివేశారు. రెండు మూడు రోజుల నుండి,



# అకాల వర్షం... అపార నష్టం



(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో వరద నీరు చేరడంతో విద్యార్థినిలను పంపించారు. సుమారు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఏ కదాటిగా నాలుగు గంటల పాటు వర్షం కురవడ%శీ% తో పట్టణం పూర్తిస్థాయిలో జల మయం అయింది.









## రోడ్లపై మైనింగ్ లారీల బీభత్సం

(మొదటి పేజీ తరువాయి..)

ధ్వంసం చేశాయి. బీటీ రోడ్డే ఉందా లేదా అన్న స్థితికి చేరడంతో, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

ప్రాణాలు పోతున్నాయి

ఇటీవల గాజులగూడెం గ్రామానికి చెందిన ఒక రైతు మైనింగ్ లారీ కింద పడి ప్రాణాలు కోల్పోవడం ఈ సమస్య తీవ్రతను స్పష్టంగా చూపుతోంది. మనుషుల ప్రాణాలు పోతున్నా, వ్యాపారాలే కొనసాగాలా? ప్రశ్నిస్తున్నారు ప్రజలు.

వర్షాకాలంలో మరింత ప్రమాదం

వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారింది. రోడ్లపై ఏర్పడిన పెద్ద గుంతల్లో నీరు నిల్వ ఉండడంతో వాహనాలు జారి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

రోడ్డు కెపాసిటీని పట్టించుకోకపోవడం

పంచాయతీరాజ్ రోడ్ల కెపాసిటీని పట్టించుకోకుండా మైనింగ్ లారీలు ఓవర్‌లోడ్‌తో వెళ్తుండటమే ఈ పరిస్థితికి కారణమని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇకపై ఇలాగే కొనసాగితే ప్రమాదాలు జరుగుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గ్రామస్తుల విజ్ఞప్తి. రోడ్డు పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలి.. రోడ్డు కెపాసిటీ మేరకే లారీలను అనుమతించాలి.. గుంతపల్లి గ్రామం గుండా కాకుండా వేరే దారిలో మైనింగ్ లారీలు వెళ్లేలా చర్యలు తీసుకోవాలి.

## దుర్గమ్మ దర్శనం పున ప్రారంభం...

(మొదటి పేజీ తరువాయి..)

సింగూర్ ప్రాజెక్ట్ నుండి నీటి విడుదల ఆగిపోవడంతో పాటు వరదలు తగ్గిపోయాయి, దీంతో ఆలయం ముందు నీటి ప్రవాహం తగ్గింది, వరదల వల్ల ఆలయం ముందు పేరుకుపోయిన పాకూరు, చెత్తాచెదారాన్ని పరిశుద్ధ సిబ్బంది రెండు రోజులపాటు శ్రమించి తీసివేసి, ఆలయాన్ని శుభ్రం చేశారు, గురువారం అమ్మవారి ఆలయాన్ని సంప్రోక్షణ నిర్వహించి ప్రత్యేక పూజల అనంతరం పున ప్రారంభించారు, దీంతో భక్తులకు అమ్మవారి దర్శనం పునః ప్రారంభమైంది, మొదటి రోజు పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## సంగారెడ్డి లో పట్టపగలు చోరీ

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డి పట్టణంలో గురువారం బైపాస్ రోడ్డు లోని రాజీవ్ గృహకల్ప కు వెళ్లే దారిలో నిలిపి ఉన్న కారు అద్దాలు పగలగొట్టి దొంగలు యాభై నాలుగు వేలు ఎత్తుకెళ్లారు. సంగారెడ్డి పట్టణం శాంతినగర్ కి చెందిన నర్సింహారెడ్డి బైపాస్ రోడ్డు లో ని అయ్యప్ప కాలనీ వద్ద కిరాణా షాప్ నిర్వహిస్తున్నాడు. బ్యాంకు నుంచి రెండు లక్షలు డ్రా చేసి కారు లో ఉంచాడు. కారు తీసుకువచ్చి ముందు ఉన్న పూల షాప్ వెనక పార్క్ చేశాడు. తర్వాత ఇద్దరు దొంగలు బైక్ పై వచ్చి అద్దాలు పగలగొట్టి యాభై నాలుగు వేలు దోచుకెళ్లారు మిగతా డబ్బులు వెనక సీట్లో ఉండడం తోగుర్తించలేక పోయారు.

## 8 మండలాలకు మంచినీటి సరఫరా నిలిపివేత

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**

జిల్లాలోని సింగూర్ ఆనకట్ట సమీపంలోని 100 ఎం.ఎల్.డి బుస్సా రెడ్డి పల్లి నీటి శుద్ధి కేంద్రంలో మరమ్మత్తులు జరుగుతున్న కారణంగా శుక్రవారం సంగారెడ్డి జిల్లాలోని ఎనిమిది మండలాలకు చెందిన 241 గ్రామాలు, 8 మున్సిపాలిటీలకు మిషన్ భగీరథ నీటి సరఫరాను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు మిషన్ భగీరథ ఈ ఈ విజయలక్ష్మి , గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని సదాశివపేట, కొండాపూర్, కంది, పటాన్చెరు ,జహీరాబాద్ మొగుడంపల్లి , కోహీర్ మునిపల్లి ,8 మండలాలలో మిషన్ భగీరథ ద్వారా వచ్చే మంచినీటి సరఫరా శుక్రవారం నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ మండలాల పరిధిలోని జహీరాబాద్, కోహిర్ ,సదాశివపేట, సంగారెడ్డి,ఇస్నాపూర్, తెల్లాపూర్, ఇంద్రేశం అమీన్పూర్ మున్సిపాలిటీలలో కూడా మంచినీటి సరఫరా జరగదన్నారు ఈ కారణంగా సంబంధిత ప్రాంతాల ప్రజలు ముందస్తుగా అవసరమైన నీటి విలువలు చేసుకోవాలని స్థానిక అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆమె ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## డంప్ యార్డ్ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కి వినతి



**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్ డంప్ యార్డ్ సమస్యను స్థానికులతో కలిసి మాజీ ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి విన్నవించారు. తక్షణమే జీవన విధానానికి అగాధంగా మారిన డంపు యార్డును మరోచోటికి తరలించేలా చూడాలని కోరుతూ ఎమ్మెల్యేకు కాలనీవాసులు వినతి పత్రాన్ని అందజేశారు. డంపింగ్ యార్డ్ సమస్య జనజీవనం పై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని ఎమ్మెల్యే వద్ద వాపోయారు. ఎమ్మెల్యే జీఎంఆర్ సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి అన్ని విధాలా కృషి చేస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు పి.చంద్రయ్య , మాజీ ఎంపిటిసి రత్నం, గాంధీనగర్ కాలనీవాసులు, బసవరాజ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థులకు విస్తృతోపాన్యాసం

**అందోల్ మేజర్ న్యూస్:**

జోగిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ .పి .రమేష్ ఆదేశానుసారం గురువారం జంతు శాస్త్ర విభాగం అధ్యాపకురాలు వి.మాధవి ఆధ్వర్యంలో విస్తృతోపాన్యాసంను ఉపన్యసించుటకు కూకట్పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ జువాలజీ ఏ. గోపాల్ కళాశాల తృతీయ, ద్వితీయ సంవత్సర విద్యార్థిని విద్యార్థులకు అంతస్రావిక వ్యవస్థ–Endocrinalsystem అనే అంశం పైన విస్తృత ఉపన్యాసాన్ని కూలంకషంగా వివరించారు. అనంతరంఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# యాజమాన్యం మొండి వైఖరి వీడాలి

- కార్మికులను పర్మినెంట్ చేసి సమస్యలు పరిష్కరించాలి
- లేనిపక్షంలో హెడ్ ఆఫీస్ ముట్టడిస్తాం
- యూనియన్ అధ్యక్షులు కే రాజయ్య




**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్చెరువు మండలంలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో గల ఫార్మ పరిశ్రమ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన రెండు రోజుల నిరాహార దీక్షలను యూనియన్ నాయకులు కే రాజయ్య గురువారం ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ... పరిశ్రమ గత 15 సంవత్సరాల నుంచి కార్మిక సమస్యలను పట్టించుకోకపోవడం లేదని మండిపడ్డారు. తక్షణమే యాజమాన్యం కార్మిక సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులను పర్మినెంట్ చేయాలని కార్మిక చట్టాలను అమలు పరచాలని యాజమాన్యాన్ని కోరారు. పరిశ్రమ యజమాన్యం మొండివైఖరి వీడి కార్మిక సమస్యల పరిష్కారానికి ముందడుగు వేయాలన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శిస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పోరాటాలకు సైతం వెనుకాడేది లేదన్నారు. చట్టాల ప్రకారం కార్మికులను నేరుగా ఉత్పత్తిలో పనిచేయించుకోరాదని కోర్ డిపార్ట్మెంట్లో చేయించుకోరాదని చెప్తున్నప్పటికీ వాటిని విస్మరిస్తూ యాజమాన్యం హిస్టారితిన వ్యవహరిస్తుందని మండిపడ్డారు. అదేవిధంగా బోనస్ 20 శాతం చెల్లించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమ యజమాన్యం కార్మిక చట్టాలను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా ఎందుకు ఉందో చెప్పాలని ప్రశ్నించారు. కార్మికులంతా సంఘటితంగా పోరాడి సమస్యలను పరిష్కరించుకునే విధంగా ముందుకెళ్తామన్నారు. కిర్బీ యూనియన్ పార్ల యూనియన్ ఇతర యూనియన్ నాయకులు దీక్షలకు సంఘీభావంగా మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు శ్రీనివాస్ రాజు పరిశ్రమ యూనియన్ నాయకులు వెంకటేష్ చంద్రయ్య అన్నాజీ శ్రీనివాస్ చంద్రకాంత్ రాములు సురేష్ ప్రభు గంగమని కార్మికులు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణంపై స్థానికులు ఆందోళన



**కంది మేజర్ న్యూస్**

సజీదాబేగం తండ్రి యండి ఫసియోద్దీన్ నివాసి, ఇంటి నెం. 13-14, లక్ష్మీనగర్ కలని, గ్రామం కంది మండలం కంది సంగారెడ్డి జిల్లా నివాసి తపనగా స్థానికులు అధికారులు మళ్లీ విచారణకు వచ్చాక వెనుకబడినట్లు సమాచారం. వారు సరైన చర్యలు తీసుకోకుండా డిస్మెంటల్ ఆర్డర్ కాపీ ఉన్నప్పటికీ స్థానాన్ని వదిలి వెళ్లిపోయారని వివరించారు.సజీదాబేగం తండ్రి యండి ఫసియోద్దీన్ తెలిపారు %-% "యండి సలావుద్దీన్ తండ్రి ఖజమియా మా ప్లాటులోకి చొరబడి, ఎలాంటి అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాన్ని చేపడుతున్నాడు. ఇదివరకు, 24.02.2025 న తగిన పంచాయితి కార్యదర్శి కంది గారికి ఈ విషయమై ఫిర్యాదు చేయడం జరిగినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు."అందువల్ల, మా గృహ ప్రక్కన ఈ అక్రమ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయించి, మాకు న్యాయసమతుల్యం కల్పించాలని మనవి చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఇలాంటివిధమైన కేసుల్లో అధికారులు బాధ్యతగల చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజాస్వామ్య చట్ట ప్రయోజనాలను రక్షించాలని మౌలిక హక్కులు సాధించుకోవాలని ప్రజలు ఆశిస్తున్నారు.

# సైబర్ నేరాలు,రక్షణ చట్టాలపై అవగాహన

**మద్దూర్/దూళ్మిట్ట,మేజర్ న్యూస్...**

దూళ్మిట్ట మండలంలోని కొండాపూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలపై, సైబర్ నేరాలు ఇతర అంశాలపై గురువారం మద్దూరు పోలీసులు, షీ టీం బృందం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై షేక్ మహబూబ్ మాట్లాడుతూ విద్యార్థి దశలో విద్యార్థులకు క్రమశిక్షణ చాలా ముఖ్యమని అవసరమైన మేరకు మాత్రమే సోషల్ మీడియా చాలని సూచించారు. చదువుకునే సమయంలో ఎలాంటి చెడు వ్యసనాలకు ఆలోచనలకు తావీయ్యకూడదని విద్యార్థులకు సూచించారు. సోషల్ మీడియా సైబర్ నేరాలతో జాగ్రత్తగా ఉండాలని సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దని గూగుల్ పే ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సదస్సులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుచ్చిరెడ్డి, హుస్నాబాద్ షీ టీం బృందం ఏఎస్ఐ సదయ్య, మహిళా కానిస్టేబుల్ ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే....




**మద్దూరు/మేజర్ న్యూస్....**

మండలంలోని కూటిగల్ గ్రామంలో జరిగిన సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే అని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. గురువారం గ్రామంలోని అమరవీరుల స్థూపానికి తూటాల మర్రికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి అధ్యక్షతన జరిగిన సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటంలో 1948 ఆగస్టు 28న 200 మంది రజాకార్ల సైన్యం గ్రామం పై మూకుమ్మడిగా దాడి చేసిందన్నారు. గ్రామంలో ఉన్న సంపదను దోచుకోవడానికి అడ్డుగా కమ్యూనిస్టుల కేంద్రంగా ఉందని గ్రామంలో దొరికిన వాళ్లను దొరికినట్టుగా పట్టుకొని ఊచ కోత కోశారని అన్నారు. 18 మంది యువకులను ఊరు బయటకు తీసుకువచ్చి గ్రామ శివారులో ఉన్న మర్రిచెట్టుకు కట్టేసి కాల్చి చంపారని అన్నారు. దీంతో గ్రామం శవాల దిబ్బగా మారిందన్నారు. దీంతో గ్రామ గ్రామాన ఎర్రజెండా అండతో కమ్యూనిస్టుల నాయకత్వంలో సాయుధ పోరాటం ఉవ్వెత్తున ఎగిసి పడిందని అన్నారు. అమరుల త్యాగాల స్ఫూర్తితో సాయుధ పోరాటం రాష్ట్రంలో అనేక ప్రజా ఉద్యమాలు జరిగాయని కమ్యూనిస్టుల పోరాట చరిత్రను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో,బండకింది అరుణ్ కుమార్, దాసరి ప్రశాంత్, మండల కార్యదర్శి ఎం డి షఫీ, బేజాడి మల్లారెడ్డి, రమేష్, మల్లి గారి ప్రశాంత్, అరె సాయిలు, వెంకటయ్య, నరసయ్య, శ్రీకాంత్, రవి తదితరులు పాల్గొన్నారు.

# సూర్య కథనానికి స్పందన......

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్..**


సూర్య
www.suryaa.com
11 Sep 2025 - Page 1


## 108 అంబులెన్స్ ఎక్కడ?

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్..**

మండలంలోని అత్యవసర సేవల కోసం వినియోగించుకునే 108 అంబులెన్స్

మిగతా 2 లో..

నేటి దినపత్రిక సూర్య ప్రచురించిన 108 అంబులెన్స్ ఎక్కడ? కథనానికి స్పందించిన గజ్వేల్ డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస్, గజ్వేల్ నుండి కుకునూరుపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ గురువారం చేరుకుంది. ఇక ఎల్లప్పుడూ మండల ప్రజలకు అంబులెన్స్ అందుబాటులో ఉంటుందని డిప్యూటీ డిఎంహెచ్ఓ తెలిపారు.ల



# గ్రామ పాలన అధికారుల బాధ్యతలు స్వీకరణ

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో విఆర్ఓ ల వ్యవస్థను రద్దు చేయడంతో గ్రామాల్లోని భూసమస్యలు ఎక్కువై,మండల అధికారులపై ఒత్తిడి పెరగడంతో పాటు ఆయా సమస్యల పరిష్కారం కూడా మందకొడిగా సాగడంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో విఆర్ఓ,విఆర్ఏ లుగా చేసి వివిధ శాఖల్లో విధులను నిర్వహిస్తున్న అర్హులైన వారికి పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణత సాధించిన వారికి గ్రామపాలన అధికారులుగా నియమించడం జరిగింది, ఈ సందర్భంగా రాయికోడ్ మండలంలోని వివిధ గ్రామాలకు కేటాయించిన 11మంది జిపిఏ లుగా బుధవారం నాడు బాధ్యతలు స్వీకరించారు,వీరికి మండల తహశీల్దార్ ఆశాజ్యోతి, డిప్యూటీ తాహసిల్దార్ , నాగేష్ పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది



# సైబర్ మోసాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి



## - జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ పోలీసు స్టేషన్ ను ఎస్పీ పరితోష్ పంకజ్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు రికార్డులను ఎస్పీ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పెండింగ్ కేసులు స్టేషన్ రికార్డులు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. డయల్ 100 కాల్స్ కు త్వరితగతిన స్పందించాలని పేర్కొన్నారు. ఆస్తి సంబంధిత నేరాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి నిఘాను మరింత కట్టుదిట్టం చేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటూ ఆన్లైన్ బెట్టింగ్ బెట్టింగ్ యాప్స్ మోసాలను గురించి ప్రజలలో ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. ఆధునిక నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ప్రయోజనాలను ఉపయోగించుకోవాలని సూచించారు. అవసరమైన చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేయాలని అధికారులను కోరారు. విధులు నిర్వర్తించే క్రమంలో సిటిజన్స్ ఫీడ్బ్యాక్ క్యూఆర్ కోడ్ పోలీస్ స్టేషన్కు వచ్చిన వారికి కనిపించే విధంగా ఉంచాలని ఆదేశించారు. యువత అత్యాశతో ఆన్లైన్ బెట్టింగ్ ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ సైబర్ మోసగాళ్లు పండిన వలలో చిక్కి తనువు చాలిస్తున్నారని వాటి నియంత్రణకు సంబంధించి దృష్టి సారించాలన్నారు. అవసరమైన చోట్ల విస్తృతస్థాయి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఉద్యోగులు స్కూల్ కళాశాల బస్సులను ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఎన్ఫోర్మెంట్ చేయాలని సూచించారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలే కీలకమని వాటి ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలన్నారు. ముఖ్యంగా షాపింగ్ మాల్స్ వ్యాపార సముదాయాలు పెట్రోల్ బంకులు, సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో పటాన్చెరువు డిఎస్పి ప్రభాకర్ అమీన్పూర్ ఇన్స్పెక్టర్ నరేష్ ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.



# సదాశివపేట మండల కురుమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

స్థానిక ఎన్ గార్డెన్ లో సదాశివపేట మండల కురుమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ మల్లేశం కురుమ,ప్రధాన కార్యదర్శి బండారు సత్యనారాయణ కురుమ పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు బూరుగడ్డ నాగేష్ కురుమ , గూడెపు మల్లయ్య కురుమ పైతర సాయికుమార్ కురుమ, ఐ సి మోహన్ కురుమ, డాక్టర్ జి శ్రీహరి కురుమ, బండారి పాండు కురుమ, ధనసరి ప్రకాష్ కురుమ, గోరుగంటి రమేష్ కురుమ, ఆందోల్ కృష్ణ కురుమ, ప్రభు కురుమ జిల్లా కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు. సదాశివపేట మండల కురుమ సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన ఏటిగడ్డ సంఘం తాజా మాజీ సర్పంచ్ శివలింగ నరసింహులు, కురుమ , ప్రధాన కార్యదర్శి కాశిపురం రవికుమార్ కురుమ, యువత అధ్యక్షులు కొత్తగాడి సురేష్ కురుమ , కార్యవర్గ సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు గడ్డమీది సత్యనారాయణ కురుమ, సింగూరి సత్యనారాయణ కురుమ, పెద్ద గొల్ల రాందాస్ కురుమ , శివలింగ గోపాల్ కురుమ , కొత్తగుళ్ల సోము కురుమ, శివకుమార్ కురుమ, అశోక్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

## బోదకాల వ్యాధి నివారణకు కృషి చేద్దాం

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**



జాతీయ బోదకాల నులిపురుగుల నివారణ చర్యల్లో భాగంగా అమీన్పూర్ కమిషనర్ జ్యోతి రెడ్డి గురువారం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు మాత్రలు పంపిణీ చేశారు. ఈ మేరకు వైద్య ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో మున్సిపాలిటీలో పని చేసే కార్మికులకు కమిషనర్ సమక్షంలో వైద్య బృందం బోదకాల నివారణ మాత్రలను వేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ... జాతీయ బోదకాల నులి పురుగుల నివారణ కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి ద్వితీయ బహుమతి పొందినందుకు (సాధనకు టీచర్ కు) ప్రశంసలు.

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**




తెలంగాణ ప్రభుత్వం జిల్లా స్థాయి బోధనాభ్యాసన సామాగ్రి మేళ ,2025-2026, జిల్లా విద్యాశాఖ మరియు సమగ్ర శిక్ష సంగారెడ్డి వారు రావు స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో, వట్టిపల్లి మండలం ఖాదిరాబాదు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు, పి సాధనకు, ఆంగ్ల బోధనా పద్ధతులు ,అనే విషయంలో జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి లభించినది. చిన్నపిల్లలకు బొమ్మలంటె చాలా ఇష్టం .బొమ్మల ద్వారా విద్యను నేర్పడం చాలా సులభం అని నిరూపించారు సాధన .ఈ బహుమతి సాధించిన సాధనకు, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ కవిత హర్షం వ్యక్తం చేస్తూ ,పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభినందించినారు.

## ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**జహీరాబాద్, మేజర్ న్యూస్**

ఉపాధ్యాయుల సేనలను గుర్తించి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పట్లోల్ల గోపాల్ ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణంలోనీ హౌసింగ్ బోర్డులో సమావేశం మచ్చేందర్ నివాసంలో జరిగింది. ఈసందర్భంగా ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్న ప్రదీప్ ముదిరాజ్ ఉత్తమ సేవదృక్పతం గల పట్లోల్ల గోపాల్, హర్యానా రాష్ట్ర మాజీ గవర్నర్, మాజీ కేంద్రమంత్రి ("బండారు దత్తాత్రేయ") సన్మానం చేసిన సందర్భంగా పి. గోపాల్ దంపతులకు రాష్ట్ర నాయకులు, పెద్దలు బొల్గర్ సంగప్ప ముదిరాజ్, సంఘం నాయకులు శ్రీశైలం ముదిరాజ్, బరూర్ దత్తాత్రి ముదిరాజ్, నర్సింలు, క్రిష్ణ, బాబురావు, రాచయ్య, విరన్న, సత్యనారాయణ, రాజా నరసింహ, మల్లికార్జున్, రఘురాం,సతీష్, పి. రవీందర్ తదితరులు ఘనంగా సన్మానం చేశారు. ముదిరాజ్ లను బీసీ డి నుండి బీసీ ఎ కి మార్చాలని,మత్స్యకారులైన ముదిరాజ్ లకు రూ. 1000కోట్లు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.



# 69వ ఎస్జిఎఫ్ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ మరియు సెలక్షన్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని తాసిల్దార్ గ్రౌండ్ లో గురువారం 69వ ఎస్జిఎఫ్ సంగారెడ్డి జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ మరియు సెలక్షన్ పోటీలను ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా ఎస్జిఎఫ్ పోటీలను మా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నిర్వహించి నందుకు ఎస్ జి ఎఫ్ పోటీల నిర్వహణ సభ్యులకు మరియు జిల్లా డీఈవో కి ముందుగా ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి సంగారెడ్డి జిల్లా డిఈఓ కి నేను ప్రత్యేకంగా వారిని అడిగి నారాయణఖేడ్ లో ఎస్ జి ఎఫ్ పోటీలు నిర్వహించాలని అడిగాను కానీ వారు జహీరాబాద్ నియోజకవర్గం వారు మరియు పటాన్ చెరూ నియోజకవర్గం వాళ్ళు అడుగుతున్నారు అని డి ఈ ఓ అనగా నేను లేదు ఎట్టి పరిస్థితుల్లో ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి పోటీలు నారాయణఖేడ్ నియోజకవర్గంలో నిర్వహించాలని పోటీలకు కావలసిన అన్ని సదుపాయోగాలు స్వయంగా నేను ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే సంజీవరెడ్డి డిఈఓ తో మాట్లాడాను వారు కూడా తప్పకుండా నారాయణఖేడ్ లోనే ఎస్ జి ఎఫ్ పోటీలను నిర్వహిస్తామని అన్నారు అని ఎమ్మెల్యే అన్నారు పోటీల్లో మొత్తం జిల్లాలో 28 మండలాలు పాల్గొంటున్నాయి ప్రస్థుతానికి 27 మండలాలు మన నారాయణఖేడ్ కి వచ్చాయని మిగిలిన ఒక్క మండలం కూడా త్వరలోనే పోటీలో పాల్గొంటుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు మన నారాయణఖేడ్ నియోజకవర్గానికి ఇండోర్ అవుడోర్ స్టేడియం కూడా మంజూరు అయ్యే స్టేజిలో ఉందని త్వరలోనే ఇండోర్ అవుడోర్ స్టేడియం ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు ఇంత వర్షంలో కూడా విద్యార్థులు క్రీడల కోసం వర్షం సైతం లెక్క చేయకుండా ఇంత ఉత్సాహంతో పాల్గొన్నందుకు విద్యార్థులను ఎమ్మెల్యే సంజీవరెడ్డి అభినందించారుఅనంతరం ఎమ్మెల్యే వాలీబాల్ విద్యార్థులను పరిచయ కార్యక్రమంలో పాల్గొనీ వాలీబాల్ పోటీలను ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట ఎస్జిఎఫ్ సంగారెడ్డి జిల్లా ఇంచార్జి శ్రీవివాస్, మరియు జిల్లా లోని పలు మండలకు సంబంచిన పిఈటి లు మరియు జహీరాబాద్ పార్లమెంట్ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్ పాటిల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాహెర్ అలి రమేష్ చౌహాన్ పిఎసిఎస్ చైర్మన్ అశోక్ రెడ్డి శంకర్ ముదిరాజ్, షారూఖన్ యూత్ కాంగ్రెస్ నాయకులు, పవన్ యూత్ కాంగ్రెస్ నాయకులు కిషన్ నాయక్, వెంకట్ నాయక్, జైపాల్ మాజీ ఉప సర్పంచ్, తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు విద్యార్థులు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# యూరియా పంపిణీ విధానాన్ని పరిశీలించిన జిల్లా అధికారి

**చేర్యాల/మేజర్ న్యూస్....**

చేర్యాల మండలంలోని ఆకునూరు చిట్యాల క్లస్టర్ కి సంబంధించిన రైతు వేదికలో పిఏసిఎస్ అధికారులు యూరియా పంపిణీ చేసే విధానాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని స్వరూప రాణి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో రైతులు వారి యొక్క రైతు వేదికలలో ఏఈఓ ద్వారా టోకెన్ ఇచ్చిన తర్వాత దాని ట్యాగ్ చేయబడిన డీలర్ దగ్గరికి వెళ్లి యూరియా తీసుకోవాలని రైతులకు సూచించారు. పి ఎస్ ఎస్ ఆగ్రోస్ ప్రైవేట్ డీలర్స్ దగ్గరకు యూరియాను తీసుకోవాలన్నారు. యూరియాతోపాటు రైతులు నానో యూరియా కూడా వాడాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో భోగేశ్వర్, ఏ ఈ ఓ లు తదితరులు పాల్గొన్నారు.



## విహెచ్పిఎస్ మండల కమిటీ ఎన్నిక....

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్..**



మండల కేంద్రంలో గురువారం వికలాంగుల హక్కుల పోరాట సమితి సభ్యులు సమావేశం నిర్వహించి అధ్యక్షులుగా కోరె శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఎడ్ల వెంకటేష్,నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా పులగారి కనకయ్య, కార్యదర్శి కానుగంటి రాజు,లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మైస రాములు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చిన్నరాజీగాని కిషన్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు 6000 రూ.ఇస్తామని చెప్పి 20 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు పెంచలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో గారమైన పుష్ప, రొయ్యల గణేష్, బండారి బాలయ్య పుల్ల రాజు దాసరి కిషన్ యాదయ్య రాజు నాగపురి మురళి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మద్దూర్/మేజర్ న్యూస్....**



మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామపంచాయతీ ఆవరణలో లద్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చిలుముల్లా మహేందర్ ఆధ్వర్యంలో గురువారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మహేందర్ మాట్లాడుతూ గ్రామాల్లో వర్షాకాలం సందర్భంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా హెల్త్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ క్యాంపు ద్వారా జ్వరం వచ్చినవారికి షుగర్, బీపీ ఉన్నవారికి, మోకాళ్ళ నొప్పులు, బాడీ పెన్స్, జలుబు దగ్గు దమ్ము ఉన్నవారికి వైద్య పరీక్షలను నిర్వహించడం జరిగిందని ఉన్నారు. రక్త పరీక్షలు అవసరం ఉన్నవారు లద్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హెచ్ ఈ ఓ భువనేశ్వర్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ రోస్లిన్, పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, ఏఎన్ఎం మల్లీశ్వరి, ఆశా కార్యకర్తలు యశోద, కవిత, కి కనకలక్ష్మి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా మటాష్..

యాడ్ఫాల్సీ వ్యాక్స్ అని పిలువబడే ఈ వ్యాక్సిన్ భారత దేశపు మొట్టమొదటి స్వదేశీ, రీకాంబినెంట్ మలేరియా వ్యాక్సిన్. సాంప్రదాయ వ్యాక్సిన్‌ల మాదిరిగా కాకుండా మలేరియా పరాన్నజీవి ప్లాస్మోడియం ఫాల్సిపరంను గట్టిగా అడ్డుకుంటుంది. ఇది సంక్రమణ వ్యాప్తిని ఆపడంలో మరింత ప్రభావవంతంగా ఉంటుంది. మలేరియాపై పోరాటంలో కీలక అడుగు పడింది. దేశంలోనే మొట్టమొదటి స్వదేశీ మలేరియా వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసేందుకు దశాబ్ద కాలంగా జరుగుతున్న ప్రయత్నం ఫలించనుంది. ఈ చారిత్రక కృషిలో ప్రధాన పాత్ర పోషిస్తోంది మన హైదరాబాద్ నగరం. హైదరాబాద్‌కు చెందిన రెండు ప్రముఖ వ్యాక్సిన్ కంపెనీలైన ఇండియన్ ఇమ్యునోలాజికల్స్ లిమిటెడ్ బయోలాజికల్ లిమిటెడ్.. ఈ వ్యాక్సిన్‌ను తయారు చేయడానికి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ నుండి లైసెన్స్ పొందాయి. 'అడ్ఫాల్సీ వ్యాక్స్ అనే పేరుతో ఈ వ్యాక్సిన్ రూపొందించబడింది. ఇది సాధారణ వ్యాక్సిన్‌ల మాదిరిగా కాకుండా మలేరియా పరాన్నజీవిని బహుళ దశలలో అడ్డుకుంటుంది.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం



## ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం మండల పరిధిలోని జుక్కల్ శివారులోనీ వ్యవసాయం మార్కెట్ గోదాం దగ్గర తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలని ఉద్దేశంలో భాగంగా అర్హులైన బహు పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలను మంజూరు చేయడమే కాకుండా 8 ట్రాక్టర్ల ఇసుకను కూడా అందిస్తున్న సందర్భంగా ఇసుక బజార్ ను గురువారం ప్రారంభించిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమ హారతి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ అర్హులైన బహు పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇండ్లను ఒక్కొక్క ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణనికి 5 లక్షల రూపాయలతో పాటు 8 ట్రాక్టర్ల ఇసుకను కూడా పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు నేను ఎన్నో రోజులుగా ఇసుక కొరకు అధికారులను ఎన్నో సార్లు ఇసుక గురించి ప్రస్తవించగా వారు కొంచెం లేట్ చేసిన లేట్ అంటే ఇసుక రవాణా సౌకర్యం లేక లేట్ అయ్యింది కానీ ఇసుకను మా నియోజకవర్గనికి అందించినందుకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారుఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారురాలు ఇసుకను మీ గ్రామ పంచాయతీ కార్యదర్శి తో కలిసి అధికారులతో మాట్లాడి మీ సొంత సౌకర్యం అంటే ట్రాక్టర్ కానీ ఇతర వాహనాలను తెచ్చుకొని ఇసుకను తీసుకొని వెళ్లాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు

కాంగ్రెస్ పార్టీ ఏదైనా మాట ఇచ్చిందంటే ఆ మాటను తప్పకుండా నెరవేర్చడం కాంగ్రెస్ పార్టీ గొప్పతం అని ఎమ్మెల్యే అన్నారు గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందని ఏ ఒక్కరికి కూడా ఒక్క ఇల్లును మన నియోజకవర్గంలో ఇవ్వలేదని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు కావున కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలను శ్రేయస్సు కోరే పార్టీ అని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఇంత మంచి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట ఉన్నతాధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# చేగుంట మండల ఎస్ టి యు అధ్యక్షులుగా పెంటా గౌడ్



**చేగుంట :మేజర్ న్యూస్**

చేగుంట మండల ఎస్ టి యు అధ్యక్షులుగా పెంటా గౌడ్,ప్రధాన కార్యదర్శిగా జి మనోహర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా ఎస్ టి యు అధ్యక్షులు శివప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య ఎలా నేతృత్వంలో గురువారం మండల ఎస్ టి యు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో మండల అధ్యక్షులుగా పెంటా గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మనోహర్ రావు,మండల ఉపాధ్యక్షులుగా సుధాకర్,కార్యదరషులుగా సలీం, కిషన్, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్, రఘుపతి, బాలచందర్, పి. సిద్ధిరాములు,మండల మహిళా అధ్యక్షురాలిగా సిహెచ్ వాణి,కార్యదర్శిగా స్వప్న ఎన్నిక కాగా, జిల్లా కార్యదర్శులుగా జి. పాండు, నర్సింలు, సి.హెచ్ సత్యనారాయణ, సిద్ధిరాములు, జగన్ లాల్లు ఎన్నికయ్యారని శివప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా చేగుంట మండల అధ్యక్షులుగా ఎన్నికైన పెంటా గౌడ్, ప్రధాన కార్యదర్శి మనోహరరావు లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను అని అన్నారు. ఎస్ టి యు రాష్ట్రస్థాయిలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. చేగుంట మండలంలో ఉపాధ్యాయులకు ఉన్న సమస్యలపై తమ దృష్టికి తీసుకువస్తే వెనువెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# పేటలో ఓ మోస్తారు వర్షం..

**పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్**

పెద్ద శంకరంపేట లో గురువారం చినుకులతో కూడిన ఓ మోస్తారు వర్షం కురిసింది.. గురువారం పెద్ద శంకరంపేట లో సంత కావడంతో మధ్యాహ్నం సమయంలో చినుకులతో కూడిన వర్షం కురియడంతో ప్రజలు సంతలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు.. వర్షం కురియడంతో వ్యాపారులు సైతం ఇబ్బందులు ఎదుర్కొన్నారు..

# నీటమునిగి వ్యక్తి మృతి...

**పాపన్నపేట మేజర్ న్యూస్:**

నీటమునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఏడుపాయల వద్ద గురువారం చోటు చేసుకుంది.ఏఎస్సై దేవీదాస్ కథనం ప్రకారం...మెదక్ పట్టణానికి చెందిన దొంతుల మహేష్ కుమార్ (42) వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.ఈనెల 6న ద్విచక్రవాహనంపై ఇంటి నుంచి బయటకు వెళ్లాడు.ఏడుపాయల వద్దకు వచ్చి అక్కడ మంజీరానదిలో కొట్టుకుపోయాడు.తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు చుట్టూ పక్కల వెతికిన ఆచూకీ లభించలేదు.గురువారం ఆలయ సమీపంలో నదిపాయ వద్ద నీటిలో కొట్టుకువచ్చి పొదల్లో తట్టుకుని కుళ్లిన స్థితిలో ఉన్న ఓ వ్యక్తి మృతదేహం స్థానికులకు కనిపించింది.పోలీసులకు సమాచారం అందించడంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.కుటుంబీకులు ఆనవాళ్లను బట్టి మృతి చెందింది సంతోష్ కుమార్ గా గుర్తించారు.పంచనామా నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.తన తమ్ముడి మృతిపై అనుమానం ఉందని మృతుడి అన్న అశ్వనీకుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

# రైతులకు యూరియా కోసం తప్పని తిప్పలు

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**



తమ గ్రామానికి యూరియా బస్తాల లోడు వస్తుందని తెలుసుకున్న మండల పరిధిలోని చిన్నగుండవెల్లి గ్రామ రైతులు ఉదయం ఐదు గంటల నుండే గ్రామపంచాయతీకి చేరుకొని టోకెన్ల కోసం చెప్పులు, ఇటుక రాయిలు,



టవళ్లను క్యూ లైన్ లో ఉంచారు. టోకెన్ల పంపిణీ ప్రారంభం కాగానే ఒకరినొకరు తోసుకుంటూ వెళ్లారు. గ్రామపంచాయతీ వద్ద టోకెన్లు తీసుకున్న అనంతరం యూరియా కోసం షాపు వద్దకు వెళ్లగా,అక్కడ షాపు యజమాని యూరియా బస్తాలకు బిల్లులు ఇవ్వకుండా ఎమ్మార్పీ కన్నా ఎక్కువ ధర తీసుకుంటున్నారని, అధికారుల అండదండలతోటే అధిక ధరలు తీసుకుంటున్నారని పలువురు రైతులు మాట్లాడుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రైతులు యూరియా కోసం పడుతున్న కష్టాలను చూసి సరిపడా యూరియాను రైతులకు అందించేలా చర్యలు తీసుకోవాలని రైతులు వాపోయారు.



# పబ్లిక్ సర్వీస్ కమిషన్ విఫలమైనందున నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని

## సంగారెడ్డి బి ఆర్ ఎస్ వి నియోజకవర్గ అధ్యక్షులు పెద్దగొల్ల శ్రీహరి,కో ఆర్డినేటర్ రాజేందర్ నాయక్ డిమాండ్



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ పిలుపు మేరకు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో బి ఆర్ ఎస్ వి జిల్లా నియోజకవర్గ అధ్యక్షులు పెద్దగొల్ల శ్రీహరి , కో ఆర్డినేటర్ రాజేందర్ నాయక్ ఆధ్వర్యంలో సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద నిరసన తెలిపారు. ..రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.దీనికి నైతిక బాధ్యత వహిస్తూ టిజిఎస్పిసి చైర్మన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. .. అభ్యర్థులకు 28 కేంద్రాల్లో సెంటర్లు కేటాయించగా కోటి ఉమెన్స్ కాలేజీలో మహిళ అభ్యర్థులకి ప్రతేకంగా రెండు సెంటర్లలో 71 మంది ఎంపికయ్యారు మిగిలిన 26 సెంటర్లో 139 మంది ఎంపికయ్యారు ఇది ఎలా సాధ్యం..అని ప్రశ్నించారు. ..563 ఉద్యోగాలలో కేవలం 9 శాతం మంది మాత్రమే తెలుగు మీడియం విద్యార్థులు ఉన్నట్లు టి జి పి స్ సి షీల్డ్ కవర్లో పేర్కొంది...ఇంగ్లీష్ లో 12,381 మంది పరీక్ష రాస్తే 508 మంది ఎంపికయ్యారు,తెలుగు లో 8,694 మంది పరీక్ష రాస్తే కేవలం 56 మంది మాత్రమే ఎంపికయ్యారు...! దీనివల్ల తెలుగు మీడియం చదివిన అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. ..అభ్యర్థులు రీ కౌంటింగ్ అప్లికేషన్ చేసుకుంటే వాళ్లకు మార్కులు తగ్గాయి..నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న పబ్లిక్ కమిషన్..2 హాల్టికెట్స్ గతంలో 2011 ఇచ్చినం అని హైకోర్ట్ కి తెలిపిన కమిషన్ ఆ రోజు సమాఖ్య రాష్ట్రంలో నాటి కమిషన్ చైర్మెన్ వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్యాయం జరిగింది అని పోరాడినం ,ఇప్పుడున్న కమిషన్ అదే విధానాన్ని అనుసరించటం వల్ల గ్రూప్ 1 అభ్యర్థులకు అన్యాయం జరిగింది ఇప్పటికైనా ప్రభుత్వం పట్టింపులకు పోకుండా హైకోర్ట్ డివిజన్ బెంచికి మరియు సుప్రీంకోర్టు కి వెళ్లవద్దని అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సదాశివపేట మండల అద్యక్షులు పాండు నాయక్, అఖిల్, నాయకులు సందీప్, అక్షయ్, నాసర్, కార్తిక్, శశి, తారా కళాశాల అద్యక్షులు శ్రీమాన్, భాను ఉదయ్, సాయితేజ, సాయికుమార్, వేణు, నాయకులు పాల్గొన్నారు..

## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

**జిన్నారం మేజర్ న్యూస్:**

జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిన్నారం ఎస్ఐ హనుమంతు అన్నారు. గురువారం మున్సిపల్ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్ఐ మాట్లాడుతూ.. రాజీ మార్గమే రాజమార్గం అని తెలిపారు. చిన్నపాటి వివాదాలు, మనస్పర్థలు కోర్టు కేసుల వరకు వెళ్లకుండా జాతీయ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని ప్రజలకు ఆయన సూచించారు. ఈ అవకాశాన్ని మున్సిపల్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నేడు జిన్నారం కి మెదక్ ఎంపీ రాక

**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం కి నేడు మున్సిపల్ బిజెపి కార్యకర్తల సమావేశాన్ని నేడు స్థానిక ఎన్ఎస్ఆర్ గార్డెన్లో కార్యకర్తల సమావేశానికి నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ శాఖ పార్టీ అధ్యక్షుడు కొత్త కాపు జగన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశానికి మెదక్ పార్లమెంటు సభ్యుడు రఘునందన్ రావు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. నాయకులు ,కార్యకర్తలు, ప్రజలు సమావేశానికి సకాలంలో హాజరుకావాలని కోరారు.

## సంగారెడ్డి ఆర్డీవోనీ కలిసిన మాజీ మున్సిపల్ చైర్మన్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డి లో గురువారం ఆర్డీవో ఆఫీస్ లో ఇంచార్జ్ ఆర్డిఓ గా వచ్చిన పాండును మాజీ మున్సిపల్ చైర్మన్ సురేందర్ గౌడ్, మధు గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. మొన్న ఆర్డీవో రవీందర్ రెడ్డి జి ఏ డి లో రిపోర్ట్ చేసిన విషయం తెలిసిందే.

## నుతన పంపాడ్ క్లస్టర్ జిపిఓ ను సన్మానించి స్వాగతం పలికిన గ్రామస్తులు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని పాంపాడ్ క్లస్టర్ గ్రామపాలన అధికారిగా బుధవారం నాడు బాధ్యతలు చేపట్టిన ఎన్.పండరీని సిరూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ సయ్యద్ బాసిత్ పటేల్ మరియు గ్రామస్తులు శాలువలతో సన్మానించి స్వాగతం పలికారు ఈయొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ యూత్ మాజీ అధ్యక్షుడు బాసిత్ పటేల్, సిరూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖాజా పటేల్, నాయకులు సంజీవులు, అంబదాస్, శివరాములు,శ్యామయ్య, ఖదీర్, శాంతన్న, తదితరులు పాల్గొన్నారు

## పలు గ్రామాల పాలన అధికారులు వీరే

**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన రాయికోడ్ తో పాటు వివిధ గ్రామాలకు 8మంది రెగ్యులర్,ముగ్గురు ఇంచార్జి గ్రామ పాలన అధికారులుగా బుధవారం నాడు పదవీ బాధ్యతలు చేపట్టారు,కాగా గ్రామాల వారిగా చూసుకుంటే రాయికోడ్ కు బి.క్రిష్ణ,పిప్పడ్ పల్లి గ్రామానికి ఇ.రాణి, ఎస్.జైపాల్(అల్లాపూర్), ఎన్.పండరీ(పంపాడ్), ఎం.సంజీవ్(ఇటికేపల్లి), ఎన్.దశరథ్(మామిడిపల్లి), కె.మల్లన్న(హుల్గెరా), బి.విక్రమ్(సింగీతం), జె.మొగులయ్య(హస్నాబాద్), ఒడీ.మైనోద్దీన్(కర్చల్), అస్త్ర బీ(జాంబిగి కె) గ్రామాలకు జిపిఓలుగా కేటాయించడం జరిగింది ఈయొక్క కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ నాగేష్, ఆర్ ఐ శ్రీకాంత్ , మరియు వివిధ గ్రామాల జి పీ ఓలు పాల్గొన్నారు



## వర్షాలు భారీగా కురుస్తున్న కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవీందర్ కళ్యాణ్

**వట్టిపల్లి,సూర్య మేజర్ న్యూస్**



మండలంలో భారీగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వట్టిపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవీందర్ కళ్యాణ్ సూచించారు మరో రెండు రోజుల పాటు శు క్రవారం మరియు శనివారం మేరకు భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు అందువలన అవసరమైతే తప్ప ప్రజలు బయటకి రాకూడదని తెలిపారు పాటుపడ్డ ఇండ్లలో ఉండొద్దని మరియు అంగన్వాడి కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలలు వంటి భద్రతమైన చోట ఉండాలని వారు కోరారు వాగులు వంకలు దాటే ప్రయత్నం చేయకూడదని తెలిపారు అవసరమైతే తప్ప బయటకు రాకూడదని వారు సూచించారు

## రైతులకు యూరియా సరఫరా..

**పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ .**

పెద్ద శంకరంపేట మండలంలోని రైతులకు గురువారం నాలుగు సెంటర్ల ద్వారా 90 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు మండల వ్యవసాయ అధికారి నాదం కృష్ణ తెలిపారు.. ప్రాథమిక సహకార సంఘం ద్వారా రెండు కేంద్రాలలో.. జగదంబ భవాని ధనలక్ష్మి ఫర్టిలైజర్ డీలర్ ద్వారా మరో రెండు దుకాణాలలో మొత్తం నాలుగు సెంటర్లలో రైతులకు యూరియా సరఫరా చేయడం జరిగిందన్నారు.. మరో రెండు రోజుల్లో పీట మండలానికి 50 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని రైతులు ఆందోళన పడవద్దని ఆయన వివరించారు..



## వర్షాలు భారీగా కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండలంలో భారీగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాయికోడ్ మండలం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య సూచించారు మరో రెండు రోజుల పాటు శుక్రవారం మరియు శనివారం మేరకు భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు అందువలన అవసరమైతే తప్ప ప్రజలు బయటకి రాకూడదని తెలిపారు పాటుపడ్డ ఇండ్లలో ఉండొద్దని మరియు అంగన్వాడి కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలలు వంటి భద్రతమైన చోట ఉండాలని వారు కోరారు వాగులు వంకలు దాటే ప్రయత్నం చేయకూడదని తెలిపారు అవసరమైతే తప్ప బయటకు రాకూడదని వారు సూచించారు

## రైతులు పంటల వివరాలను ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలి: మండల ఏవో సారిక

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని రైతులు తమ పొలాలలో వేసిన పంటల వివరాలను తమ గ్రామాల వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు తెలిపి వాటిని ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని,ఆన్లైన్ లో నమోదు చేసుకోవడం ద్వారా సీసీఐ లో అమ్మడానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వుంటుంది కావున ఈనెల 30వ తేదీ వరకు రైతులు తమ పట్టా పాస్ బుక్ ను తీసుకుని ఆయా క్లస్టర్ ల ఏఈఓ లను కలవాలని మండల వ్యవసాయ అధికారి సారిక గురువారం ఓ ప్రకటన లో తెలిపారు.